# అవేకళ్ళు

## దాసు మధుర భారతి

డాక్టర్ శ్రీధర్ హడావుడిగా భోం చేస్తున్నాడు హాస్పిటల్‌కు వెళ్ళడానికి.

"సుబ్బులు యెలా వున్నాడురా? బతుకుతాడా నాయనా" ఆదుర్దాగా అడిగారు లక్షమ్మగారు.

"చెప్పలేనమ్మా, కోమాలో వున్నాడు. తెలివి వస్తేనే ఏదైనా ఆశ. నే వస్తా. లేటవ వచ్చు. వ్రీ అవక. సుబ్బులు మనవాడని మిగతా డాక్టర్లంతా కూడా చాలా కేర్ తీసుకుంటున్నారు. తర్వాత దేముడి దయ".

"అంతేలే మన చేతిలో ఏముంది? వాడికి తెలివి వస్తే మాత్రం నాకు ఫోన్ చెయ్యి. వాడి దగ్గర కూర్చోలేను. ఇంట్లోనేమో పిచ్చెక్కేట్లుగా వుంది" అన్నారావిడ కళ్ళు తుడుచుకుంటూ.

సుబ్బులు డాక్టరుగారింటికి రాక ముందు హాస్పిటల్లో టీ సప్లయి చేస్తూండేవాడు. పదేళ్ళ వయసుండుం దేమో. తేనెకళ్ళు, నవ్వు మొహం, దువ్వుకోని ఉంగరాల జుట్టు. ఎర్రగా, బొద్దుగా బాగుండేవాడు. ఎప్పుడు చూసినా సినిమా పాటలు పాడుకుంటూ ఉషారుగా తిరుగుతుండేవాడు.

నైట్ డ్యూటీలో డాక్టర్లు, నర్సులు నిద్రపోగొట్టు కోడానికి సుబ్బులుచేత పాటలు పాడించుకొనేవాళ్ళు. శ్రీధర్‌కి వాడంటే చాలా ఇష్టం.

ఎక్స్ట్రా డబ్బులు, ఈనాములు పుచ్చుకునేవాడు కాదు. "ఏదైనా కొనుక్కోవోయ్" అంటె, "నా. కెందుకండీ, ఎవరున్నారు తింటానికి. అమ్మా, నాన్నా, అక్కా, చెల్లా. ఎవ్వరూ లేరు" అనేవాడేగాని ఏడుపు ముఖం మాత్రం పెట్టేవాడు కాదు.

"నెల కెంతొస్తుందోయ్" అన్నాడు శ్రీధర్ ఓ రోజు.

"వంద. కేంటిన్ భోజనం ఫ్రీ."

"చదివిస్తే చదువుకుంటావా?"

"నేనా! చదువా! ఒకవేళ చదువుకున్నా డబ్బు సంపాదించేందుకేగా. ఈ వంద చాలు నాకు."

"ఎప్పుడింతే సర్వర్‌గా యెందుకోయ్? బాగా డాక్టర్ చేసి సంపాదించు."

"నిజంగానా! నా కంత చదువొస్తుందా!" అంటూ ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

"ఓ పని చెయ్. నేను రెండొందలిస్తా. మా ఇంట్లో వుండు మా అమ్మకు సాయంగా. పుస్తకాలు, బట్టలు కూడా నేనే ఇస్తా. అమ్మ లెక్చరర్‌ చేసి రిటైరయి ఇంట్లో వున్నారు. నీకు చదువు చెప్తారు, ఆమెకు మంచి కాలక్షేపమూ అవుతుంది. ఏమిటి వస్తావా?" అన్నాడు శ్రీధర్.

ఏడెనిమిదేళ్ళుగా శ్రీధర్ ఇంట్లోనే వుంటున్నాడు. "ఆంటీ" అంటూ వెంట వెంట తిరుగుతూ ఆమె కొడుకు కంటె ఎక్కువ దగ్గరయిపోయాడు సుబ్బులు. ఇంటికొచ్చిన ప్రతి పత్రిక ఇంగ్లీషు-తెలుగు అన్నీ చదవడం నేర్చుకున్నాడు. శ్రీధర్ కొచ్చే మెడికల్ మాగ్జైన్స్‌తో సహా అన్నీ చదివేవాడు.

ఆమె తమాషాగా "ఏరోయ్, మెడిసిన్ చదవడం వానే డాక్టరయ్యేట్లున్నావే" అంటూ ఆట పట్టించేవారు.

ఆ కాస్తకే వాడు డాక్టరయినట్టు, తెల్ల కోటుతో, స్టెతస్కోపుతో స్టయిల్‌గా తిరుగుతున్నట్లు కలల్లోకి జారుకునేవాడు.

మెడికల్ మాగజైన్స్ ప్రభావంవల్లనేమో, "ఆంటీ! నే రక్తదానం చేస్తా, కిడ్నీ దానం చేస్తా, నేత్ర దానం చేస్తా.





## బాలకృష్ణుడే చూడమ్మా

వెన్నా మన్నూ ఒకటిగ తలచి
తేడాలెంచక తిన్నది ఎవరు?
వెదురును వేణువు చేసి ఎదలలో
పొగడలు పొన్నలు పూచినవాడు
ఎవరమ్మా? వాడెవరమ్మా?
అందెల రవళితో విందులు వేసి
కాలనాగు మదమణచిన వాడు
తలపై పింఛము, కస్తురి తిలకము
అల్లరి చేతల నల్లని వాడు
ఎవరమ్మా? వాడెవరమ్మా?
కౌస్తుభధారుడు కమనీయ రూపుడు
బాలకృష్ణుడే చూడమ్మా
గోపాల కృష్ణుడే వీడమ్మా

— స్వరాజ్యం రామకృష్ణ

డాక్టర్లకు పనికొస్తే నా బాడీ అంతా ఇచ్చేస్తా'' అనేవాడు. వాటిల్లో వింతలు, విడ్డూరాలు చదువుతూ ''కొన్నాళ్ళకు మనుషులు అసలు చావరేమో'' అని ఆశ్చర్యపోయేవాడు.

అలాంటి సుబ్బులు మెట్రిక్ పరీక్ష కోసం పుస్తకాలు కొనితెచ్చుకుంటూ ఏక్సిడెంటయి హాస్పిటల్లో కోమాలో వున్నాడు.

ఇల్లంతా వాడు లేని కారణంగా నిశ్శబ్దంగా స్మశానంలా వుంది. 'అక్కడే సప్లయర్‌గా వుంటె ప్రమాదం జరిగేవాడేమో! అనవసరంగా వాణ్ణి ఇంటికి తెచ్చుకుని వాడి ప్రాణం మీదికి తెచ్చేమేమోనని ఇద్దరికిద్దరూ దుఃఖంలో మునిగిపోయారు. రెండు రోజులుగా నిద్రాహారాల్లేకుండా వున్నారు లక్షమ్మగారు.

ఆమె కయితే ఎటు చూసినా వాడు నిలబడి ఆ తేనె కళ్ళతో నవ్వుతున్నట్టే, ఆంటీజీ అని పిలిచినట్టే ఏదో ఆలాపన, పగలూ రాత్రి కూడా.

మూడో రోజు ఆ ఆశ కూడా లేకుండా అనంతంలో కలిసిపోయాడు సుబ్బులు.

నెల రోజుల తర్వాత లక్షమ్మగారు పూజ చేసు కునే సమయంలో ఎవరో బెల్ కొట్టారు.

''వస్తున్నా'' అంటూ ఆమె లేచే లోపల ''ఆంటీజీ'' అన్న పిలుపు మళ్ళీ.

''సుబ్బులూ! వచ్చావా!'' అంటూ పరుగు పరుగున వచ్చారు గుమ్మం దగ్గరికి.

''సుబ్బులు రావడ మేమిటి? వామతి మండినట్టే వుంది'' అనుకుంటూ తలుపుకు వున్న చిన్న గుండ్రటి అద్దంలోగుండా చూశారు 'ఎవరో' అనుకుంటూ.

అంతే ఆమె ఆశ్చర్యానికి అంతులేదు. అవే కళ్ళు, తేనె కళ్ళు, నవ్వే కళ్ళు.

''సుబ్బులూ, నువ్వట్రా'' అంటూ ధడాల్న తలుపు తీశారు.

నుంచున్నది సుబ్బులు కాదు గాని, సుబ్బులు కళ్ళను తన కళ్ళుగా చేసికొని కటిక చీకటిలో నుంచి వెలుగులోకి వచ్చిన మరొక రాములు.

తనకు నేత్ర దానం చేసిన సుబ్బులుకు ప్రియాతి ప్రియమయిన 'ఆంటీజీని' చూడడానికి వచ్చాడు రాములు.

విషయం విన్న లక్షమ్మగారు ఆనందించాలో, దుఃఖించాలో తెలీని స్థితిలో శిలలా నిల్చుండిపోయారు.


SREE THARACHENDRA INTERNATIONALS' Picture Producers & Book Publishers

NO 2 S. B. I COLONY ; TIRUPATI – 517 501

శృంగార - సాంఘిక - డిటెక్టివ్ అండ్ సెంటిమెంటల్ నవలా రచయిత శ్రీ తారాచంద్ర నిర్వహణలో నిర్మింపబడు

1 ఆదర్శ వాది అన్నమయ్య
2 సజీవ శిల్పాలు

అను రెండు సంగీత సంచలనాత్మక చిత్రముల యందు నటించుటకు గాను—

అందంలో నూ! అనుభవంలో నూ॥
నటనలో నూ! నాట్యంలో నూ॥
స్వరంలో నూ! గళంలో నూ॥
ప్రతిభ గల

నూతన నటీ నటులు కావలెను

ఉత్సాహవంతులైన యువతి యువకులు వివిధ భంగిమలతో కూడిన ఫోటోలను వారి బయోడేటాతో జతచేసి పంపవలెను

శ్రీ తారాచంద్ర కలం నుండి వెలువడిన రెండు నవలలను నూతన నటీ నటుల పరిచయములతోనూ, ఫోటోలతోనూ కలిగిన అనుబంధముతో సహ ముందుగా విడుదల చేయుటకు నిర్ణయించినాము. ప్రతినెల మా సంస్థ నవలలను ప్రచురించుటకు సంకల్పించింది. మరియు మా సంస్థచే ప్రచురించు ప్రతి నవలను చలనచిత్రంగా రూపొదించుటకు సంకల్పించితిమి.

కాపీలు కావలసిన వారు కమీషన్ మినహాయించుకొని ఆర్డర్లతో పాటు అడ్వాన్సులు పంపవలెను.

1) ఆదర్శవాది అన్నమయ్య వెల రూ 15/- లు
2) సజీవ శిల్పాలు వెల రూ 15/- లు

ఏజంట్లు కావలెను

10 కాపీల వరకూ 25% కమీషన్
10 కాపీలకు పైబడి 33⅓% ఇవ్వబడును
పై నవలలు విడుదలకు సిద్ధముగా మన్నాయి